# 176. (357)

"దేవా నీ కృప చొప్పున నన్ను కరుణింపుము, నీ వాత్సల్యబాహుళ్యము చొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము" కీర్తనలు 51:1

పల్లవి: నాదు హృదయపు ద్వారము తెరచెదను యేసు పాపపు రోగికి నీవెగతి

1. యేసు చచ్చిన వారిని లేపితివే మరి కుంటికి కాళ్ళను యిచ్చితివే
   నేను పాపిని రోగిని నీవేగతి నాకు దిక్కిక లేదిక వేరెక్కడ ॥నాదు॥

2. ప్రభు కుష్టును ప్రేమతో ముట్టితివి మరి దుష్టుల చెంతను చేరితివి
   నాదు పాపపు కుష్టును పారద్రోలి పరిశుభ్రత నియ్యుము నీవేగతి ॥నాదు॥

3. యాయీరు కుమార్తెను లేపితివి మరి మృతుడగు లాజరు బ్రతికెనుగా
   నేను చచ్చిన పాపిని శరణు ప్రభూ నాకు వేరొక మార్గము లేదికను ॥నాదు॥

4. ప్రభు మార్గము ప్రక్కన కూర్చొనిన ఆ అంధుని ధ్వనిని వింటివిగా
   నేను పాపిని అంధుని యేసుప్రభు నను దాటకు దిక్కిక లేదు ప్రభు ॥నాదు॥